



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఆదిలాబాద్

మంచిర్యాల
నిర్మల్ - కొమరం భీం
ఆసిఫాబాద్

ఆదివారం 27 జూలై 2025 పేజీలు 06




# విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలి

## - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**

ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, సంక్షేమ వసతి గృహాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు నాణ్యమైన పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం ఉదయం 8 గంటలకు జిల్లా కేంద్రంలోని షెడ్యూల్డ్ కులాల సంక్షేమ కళాశాల బాలికల వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి విద్యార్థులకు అందిస్తున్న ఆహారం నాణ్యత, వసతి గృహ పరిసరాలను పరిశీలించి, మెస్ కమిటీ సభ్యులతో రోజువారి ఆహార పట్టిక అమలుపై వివరాలు అడిగి తెలుసుకుని, విద్యార్థినులతో కలిసి అల్పాహారం చేశారు. మిగితా.2లో




### ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు

# ప్రయోగాత్మక విద్యను అందించాలి

### -జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**

జిల్లాలో విద్యా ప్రమాణాలను మెరుగుపరచడంపై దృష్టి సారించిన




జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ శనివారం కడెం మండలంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను అకస్మాత్తుగా సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణం, తరగతి గదులు, స్టోర్ రూమ్, వంటగది వంటి ప్రాంతాలను కలెక్టర్ పరిశీలించారు. (మిగితా..2లో )



# విద్యార్థులకు నాణ్యమైన బోధన, రుచికరమైన ఆహారం,ఆరోగ్యం అందించాలి

## - జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**ఆసిఫాబాద్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**

ప్రభుత్వ పాఠశాలలు,సంక్షేమ వసతి గృహాలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన,రుచికరమైన ఆహారం అందించడంతో పాటు వారి ఆరోగ్యం పట్ల ప్రత్యేక చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. శనివారం జిల్లాలోని కాగజ్ నగర్ పట్టణంలో గల పెట్రోల్ పంపు ఏరియాలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లాతో కలిసి సందర్శించి పాఠశాల పరిసరాలు, త్రాగునీటి కుళాయిలు, తరగతి గదులు, విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం నాణ్యత,వంటశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు రుచికరమైన భోజనం అందించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని, మెనూ ప్రకారం విద్యార్థులకు పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించాలని తెలిపారు. ఇప్పటి నుండే 10వ తరగతి విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని, సబ్జెక్టులలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం పట్టణంలోని ఎల్లా గౌడ్ తోటలో గల ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి జ్వర పీడితులకు అందిస్తున్న వైద్య సేవలపై ఆసుపత్రి పర్యవేక్షకులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అవుట్ పేషంట్ సేవలు, ఆసుపత్రిలోని అన్ని వార్డులను పరిశీలించారు. మిగితా.2లో

# కార్గిల్ అమరవీరులకు ఘన నివాళులు

### - ఘనంగా కార్గిల్ దివస్

### - జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్,సూర్య మేజర్ న్యూస్**



మున్సిపల్ కార్యాలయ ఆవరణలో శనివారం కార్గిల్ విజయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా పాల్గొని కార్గిల్ యుద్ధంలో దేశానికి ప్రాణత్యాగం చేసిన అమరవీరులకు ఘనంగా నివాళులు అర్పించారు.కలెక్టర్ మాట్లాడుతూ కార్గిల్ విజయ్ దివస్ కు 26యేళ్లు నిండాయాని అన్నారు.ఆపరేషన్ విజయ్ పేరిట కార్గిల్ నుంచి యుద్ధభేరి మోగించి కార్గిల్ కొండల నుంచి శత్రుమూకలను తరిమికొట్టిన సందర్భంగా ప్రతీయేటా జులై 26న కార్గిల్ విజయ్ దివస్‌ను నిర్వహించుకుంటున్నామని ఇవాల్టితో కార్గిల్ విజయ్ దివస్‌కు సరిగ్గా 26ఏళు నిండాయన్నారు.కార్గిల్ యుద్ధం భారత సైనికుల ధైర్యం, దేశభక్తికి అద్దం పడుతుందని వారి త్యాగాల వల్లనే మనం నేడు సుశాంతంగా జీవించగలుగుతున్నాం అని తెలుపుతూ యువత దేశసేవలో ముందుండాలి, అని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆర్ డి ఒ స్రవంతి, మున్సిపల్ కమిషనర్ సీవియన్ రాజు,ఎక్స్ సర్వీస్ మెన్ మెంబర్, తదితరులు పాల్గొన్నారు.

# వార సంతలో వసతులు కరువు

### - సిపిఐ జిల్లా సమితి సభ్యులు బానేష్



**బెల్లంపల్లి, సూర్య మేజర్ న్యూస్:**

తాండూర్ మండల కేంద్రంలోని కొత్తపల్లి గ్రామపంచాయతీ పరిధిలో ప్రతి శనివారం జరుగు వారసంతలో కనీస సౌకర్యాలు కల్పించడంలో అధికారులు విఫలమవుతున్నారని, వారసంతకు మంచిర్యాల జిల్లా కాకుండా కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా నుండి కూడా వేలాది మంది వచ్చి పోతుంటారు. సంతలో షెడ్లు, గద్దెలు, నిర్మించక పోవడంతో ప్రతి శనివారం నేలపైనే వ్యాపారం సాగిస్తున్నారని,కురుస్తున్న వర్షాలకు అంతా బురద మాయంగా మారి కొనుగోలుదారులు, వ్యాపారులు చాలా ఇబ్బంది పడుతున్నారని అడుగు తీసి అడుగు వేయలేని పరిస్థితి ఉన్నదని,అలాగే మూత్రశాలలు,మరుగుదొడ్లు నిర్మించి వాడకంలో ఉంచాలని ఇప్పటికైనా అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి సౌకర్యాలు కల్పించాలని మంచిర్యాల జిల్లా సిపిఐ జిల్లా సమితి సభ్యులు కొండు బానేష్ కోరారు.

# సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి - జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

**ఆదిలాబాద్, సూర్య మేజర్ న్యూస్**



సైబర్ నేరాల ద్వారా నేరగాళ్లు అమాయక ప్రజలను బురిడీ కొట్టిస్తూ డబ్బు దోచుకుంటున్న సందర్భంలో ప్రజలు అప్రమత్తతో వ్యవహరించాలని ఎలాంటి అత్యాశతో డబ్బులను పోగొట్టుకోకుండా ఉండాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలియజేశారు. గతవారం జిల్లా సైబర్ క్రైమ్ బృందానికి వచ్చిన ఫిర్యాదులపై వివరించారు. ఈవారం జిల్లా సైబర్ క్రైమ్ బృందానికి 14 ఫిర్యాదులు అందాయని అందులో డబ్బు అత్యాశతో ప్రజలు తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలనే ఆలోచనతో ఉన్న వారిని సైబర్ క్రైమ్ నేరగాళ్లు ఉచ్చులోకి దించుతూ వారి డబ్బును కాజేస్తున్నారని తెలిపారు. ప్రస్తుత సమాజంలో జరుగుతున్న నూతన సైబర్ క్రైమ్ పద్ధతులు ఇన్వెస్ట్మెంట్ ( మిగితా...2లో )

సూర్య
www.suryaa.com
ఆదివారం 27 జులై 2025

# విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలి- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మొదటి పేజీ తరువాయి...**



ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యారంగాన్ని బలోపేతం చేస్తూ ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతుందని, అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలలో త్రాగునీరు, విద్యుత్, మూత్రశాలలు ఇతర అన్ని సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన, రుచికరమైన ఆహారం అందించడం జరుగుతుందని, ఆహారం తయారీలో తాజా కూరగాయలు, నిత్యవసర సరుకులు వినియోగించాలని, విద్యార్థులకు వేడి భోజనం, శుద్ధమైన త్రాగునీరు అందించాలని తెలిపారు. వర్షాకాలం సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, వసతి గృహాన్ని పరిశుభ్రంగా ఉంచాలని, విద్యార్థులకు ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు నిర్వహించాలని తెలిపారు. విద్యార్థినుల మానసిక పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ సరైన మార్గ నిర్దేశం చేసి వారిలో మనోధైర్యాన్ని కల్పించాలని సంక్షేమ అధికారిని ఆదేశించారు. వసతి గృహ సంక్షేమ అధికారి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని తెలిపారు. వసతి గృహంలో నెలకొన్న నీటి సమస్య కలెక్టర్ దృష్టికి తీసుకురాగా బోర్ వెల్ మంజూరు చేసి సమస్యను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం మంచిర్యాల పట్టణంలోని సాయికుంటలో గల ప్రభుత్వ గిరిజన సంక్షేమ పాఠశాలను ఆకస్మికంగా సందర్శించి విద్యార్థులకు అందుతున్న సదుపాయాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. వర్షాకాలం అయినందున విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, సీజనల్ వ్యాధుల నియంత్రణకు పాటించవలసిన జాగ్రత్తలపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు సిహెచ్. దుర్గాప్రసాద్, సహాయ సాంఘిక సంక్షేమ అధికారి ఎం. రవీందర్, వసతి గృహ సంక్షేమ అధికారి డి. చందన సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ప్రయోగాత్మక విద్యను అందించాలి

### -జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**మొదటి పేజీ తరువాయి...**



సందర్శనలో భాగంగా కలెక్టర్ స్వయంగా ఏడవ తరగతి విద్యార్థులకు భౌతిక శాస్త్రంలోని దర్పణాలు పాఠాన్ని బోధించి, పటాలు గీయించారు. విద్యార్థుల దగ్గరుండి జవాబులు తెలుసుకున్నారు. తద్వారా సృజనాత్మకత పెరిగేందుకు ప్రయోగాత్మక విద్య ఎంతో అవసరమని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రతిరోజూ అన్ని తరగతుల్లో కనీసం 15 నిమిషాల పాటు చదవడం నేర్పించాలని ఉపాధ్యాయులకు సూచించారు. అలాగే, కొత్తగా చేరిన విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోటుబుక్కులు, యూనిఫార్ములు సమయానికి అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పదవ తరగతి విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడుతూ సిలబస్ ప్రగతిపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. బోర్డు పరీక్షలకు లక్ష్యంగా ఇప్పటి నుంచే చదువులకు ప్రాధాన్యత ఇవ్వాలని విద్యార్థులను ఉద్దేశించి అన్నారు. విద్యార్థులకు అందుతున్న మధ్యాహ్న భోజనం, ఇతర వసతులపై విద్యార్థులే స్పందించేలా ప్రశ్నలు అడిగారు. పాఠశాల పరిసరాలను శుభ్రంగా ఉంచాలని కలెక్టర్ అధికారులకు ఆదేశించారు. ఈ తనిఖీలో ఎంపీడీవో అరుణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### - జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

**మొదటి పేజీ తరువాయి...**

ఫ్రాడ్, జాబ్ ఫ్రాడ్, క్రెడిట్ కార్డు డెబిట్ కార్డు ఫ్రాడ్, సోషల్ మీడియా ఫ్రాడ్, లోన్ ఫ్రాడ్ లాంటివి జరుగుతున్నాయని వాటి వల్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గతవారం ఆదిలాబాద్ జిల్లాలో నమోదైన పలు ఫిర్యాదుల వివరాలు. ఆదిలాబాద్ రెండో పట్టణ పోలీస్ స్టేషన్ లోని పరిధిలో సిఐడి అధికారులు అంటూ ఫోన్ ద్వారా బెదిరించి నువ్వు అశ్లీల దృశ్యాలు చూస్తున్నావు నీపై ఫిర్యాదు వచ్చింది డబ్బులు పంపకపోతే కేసు నమోదు చేస్తామంటూ బెదిరించగా బాధ్యతలు 17వేల రూపాయలను పంపి మోసపోవడం జరిగిందని మావల పోలీస్ స్టేషన్ పరిధిలోని ఒక బాధితునికి లోన్ ద్వారా 50 వేల రూపాయలను అందజేస్తామని వివరాలన్నీ సేకరించి అతని వద్ద నుండి 20 వేల రూపాయలను తస్కరించడం జరిగిందని ఇచ్చోడ మండలంలోని ఒక బాధితుడు ఇంస్టాగ్రామ్ నందు భారత్ ఫర్టిలైజర్ అనే లింక్ ని ఓపెన్ చేసి బిజినెస్ ద్వారా అధిక డబ్బులు తక్కువ సమయంలో సంపాదించగలమని చెప్పిన సైబర్ నేరగాళ్ల మాటలు నమ్మి విడతల వారీగా దాదాపు 3 లక్షల రూపాయలను వారికి అందజేయడం జరిగిందని అలాగే మావల పరిధిలోని ఒక బాధితుడు క్రెడిట్ కార్డు అప్లికేషన్ వీడియో కాల్ ద్వారా చేస్తూ తన స్క్రీన్ ని షేర్ చేయడం ద్వారా దాదాపు 70 వేల రూపాయలను సైబర్ నేరగాళ్లు అతని అకౌంట్ నుండి తస్కరించడం జరిగిందని తెలిపారువీరందరూ జిల్లా సైబర్ కార్యాలయంలో 1930 లేదా వెబ్సైట్ నందు ఫిర్యాదు చేయగా, జిల్లా పోలీసు యంత్రాంగం తక్షణమే స్పందించి వారి అకౌంట్లో ఉన్న డబ్బులను సాధ్యమైనంత వరకు ఫ్రీజ్ చేయడం జరిగిందని తెలిపారు. అందుకే బాధితులు సైబర్ నేరగాళ్ల ద్వారా మోసపోయామని గ్రహించిన వెంటనే గోల్డెన్ హవర్ గంటలోపు స్పందించి 1930 ఫిర్యాదు చేయాలని తెలిపారు. ప్రస్తుత సమాజంలో జరుగుతున్న నేరాలపై ఎప్పటికప్పుడు సైబర్ క్రైమ్ సిబ్బంది అవగాహన సదస్సులను ఏర్పాటు చేస్తూ ప్రజలను చైతన్య పరచడం జరుగుతుందని, వీలైనంతవరకు అప్రమత్తతో ఉంటూ ప్రజలు సైబర్ నేరగాల ద్వారా మోసపోకుండా ఉండాలని సూచించారు.

## జన్నారం ఐకెపి ఎపిఎంగా లలిత కుమారి నియామకం

**జన్నారం, జూలై 26, సూర్య మేజర్ న్యూస్ :**

జన్నారం ఇందిరా క్రాంతి పథకం ఏపీఎంగా మందమర్రి రూరల్ లో



విధులు నిర్వహిస్తున్న లలిత కుమారి నియామకం అయ్యారు. ఇంతకాలం పాటు జన్నారం ఏబీఎన్ గా విధులు నిర్వహిస్తున్న సిహెచ్.బుచ్చన్న మంచిర్యాల ఏపీఎంగా నియమితులయ్యారు. ఈనెల 25న మంచిర్యాలలో జరిగిన కౌన్సిలింగ్ బదిలీల్లో కలెక్టర్ కుమార్ దీపక్ ఉత్తర్వులు జారీ చేశారు. నూతనంగా నియామకం అయిన ఏపిఎం లలిత కుమారి ఆగస్టు 1న బాధ్యతలు స్వీకరించనున్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన బోధన,రుచికరమైన ఆహారం,ఆరోగ్యం అందించాలి

### - జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**మొదటి పేజీ తరువాయి...**



వివిధ చికిత్సల కొరకు వచ్చేవారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని, అవసరమైన ఔషధ నిల్వలు అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. పట్టణంలోని మార్కెట్ ఏరియాలో గల మన ఆగ్రోస్ ఫర్టిలైజర్ దుకాణాన్ని తనిఖీ చేసి స్ప్రే మందులను పరిశీలించి వాటి ధరల వివరాలు, స్టాకు రిజిస్టరు, రసీదు పుస్తకాలను పరిశీలించారు. ప్రస్తుతం వరి నాట్లు కొనసాగుతున్నందున రైతులకు యూరియా కొరత లేకుండా చూడాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. స్టాకు నిల్వలు, ధరల పట్టికను షాపు ముందు కచ్చితంగా ప్రదర్శించాలని తెలిపారు. జిల్లాలో ప్రతి మంగళవారం, శుక్రవారం డ్రై డే - ఫ్రైడే కార్యక్రమాలు నిర్వహించి ఇండ్ల ఆవరణలో గల పాత సామాన్లు, టైర్లలో నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని, దోమల వృద్ధిని అరికట్టేందుకు ఆయిల్ బాల్స్, బ్లీచింగ్ పౌడర్ పిచికారి చేయాలని తెలిపారు. వర్షాకాలం అయినందున సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా ప్రస్తుతం చర్యలు చేపట్టాలని, వ్యాధుల వ్యాప్తి నియంత్రణపై పాటించవలసిన జాగ్రత్తలను ప్రజలకు అవగాహన కల్పించాలని, వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ప్రజలకు వైద్య సేవలు అందించాలని తెలిపారు. ప్రస్తుతం జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్నందున వాగులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయని, వ్యవసాయదారులు, ప్రజలు వాగుల వద్దకు వెళ్లకూడదని, అత్యవసరమైతేనే బయటకు రావాలని తెలిపారు. లోతట్టు ప్రాంతాలు, వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. జిల్లాలోని అన్ని యాజమాన్యాల పాఠశాలలు, వసతి గృహాలు, గురుకులాలను తహసిల్దార్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మండల విద్యాధికారులు తనిఖీలు నిర్వహించి విద్యార్థుల సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ మధుకర్, కాగజ్ నగర్ డివిజన్ వ్యవసాయ సంచాలకులు మనోహర్, వ్యవసాయ శాఖ అధికారులు, ఆసుపత్రి పర్యవేక్షకులు, వైద్యులు, విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉట్నూర్‌లో రేపు జరగబోవు సి ఆర్ టి అర్హత పరీక్ష పారదర్శకంగా నిర్వహించాలని

### - ఐటిడిఏ.ప్రాజెక్ట్ అధికారి కుష్బూ గుప్తా

**ఉట్నూర్, సూర్య మేజర్ న్యూస్ :**

స్థానిక కొమురం భీం కాంప్లెక్స్ నందలి సమావేశ మందిరంలో ప్రాజెక్టు అధికారి



కుష్బూ గుప్తాతో ఎస్ డి సి గంగాధర్, డిడి అంబాజీ,ఈ పి ఓ పి వి టి జి మనోహర్, పీహెచ్ఓ సందీప్ కుమార్, డి ఎం జి సి సి, ఏసీఎంఓ జగన్‌లతో కలిసి నేడు జరగబోవు సిఆర్టి అర్హత పరీక్ష పై ఇన్విజిలేటర్స్, చీఫ్ స్పెషల్ ఆఫీసర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు.సిఆర్ టి అర్హత పరీక్ష హాజరగు విద్యార్థినీ విద్యార్థులు ఉదయం 10 గంటలకు కేబి కాంప్లెక్స్ నందలి పరీక్షా కేంద్రాలకు ముందుగా ఉండాలని,పరీక్షా సమయం ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఉంటుంని,పరీక్షకు హాజరవ అభ్యర్థులు తమ ఓటర్ ఐడి, ఆధార్ కార్డ్, డ్రైవింగ్ లైసెన్స్ ఏదైనా ఒక దానిని చూపవలసి ఉంటుందని అన్నారు. పరీక్షా కేంద్రంలో ప్రవేశించిన అనంతరం సమయానికి ముందు బయటకు అనుమతించరని, సమయం అయిన తర్వాత ఆన్సర్ సీటుతోపాటు క్యూస్షన్ పేపర్ కూడా ఇవ్వవలసి ఉంటుందని అన్నారు. పరీక్ష నిర్వాహణ ఉదయం 8:30కు కొమరం భీము కాంప్లెక్స్ నందు రిపోర్టు చేసి వారికి సంబంధించిన ఐడి కార్డులు,ఎగ్జామ్ మెటీరియల్ తీసుకోవాల్సిందిగా ఆదేశించారు. ప్రతి పరీక్షా కేంద్రంలో ఇరువదిమంది అభ్యర్థులు ఉంటారని, వారికి ఒక ఇన్విజిలేటర్ 30 మంది అభ్యర్థులకు ఇద్దరు ఇన్విజిలేటర్ ,50 మందికి ముగ్గురు చొప్పున ఇన్విజిలేటర్స్ విధులు నిర్వహిస్తారని అన్నారు. ప్రతి హాలులో సీసీ కెమెరాలు అమర్చబడి ఉన్నాయని, అభ్యర్థులకు ఇన్విజిలేటర్స్ ఎటువంటి సహాయ సహకారాలు అందించరాదన్నారు. జరగబోవు సిఆర్టి అర్హత పరీక్షకు 2200 మంది హాజరవుతున్నారని, పరీక్ష రాయబోవు అభ్యర్థులు సెల్ ఫోనులు, స్మార్ట్ వాచీలు అనుమతించబడవని ఇన్విజిలేటర్లకు సూచించడం జరిగింది.

## రైతులకు ఎరువులు, అధిక ధరకు అమ్మితే చర్యలు

### -మండల వ్యవసాయ అధికారి మహేందర్

**నస్పూర్, జులై 26, సూర్య మేజర్ న్యూస్:**

రైతులకు ఎరువులు అధిక ధరకు అమ్మితే చర్యలు తప్పవని, నస్పూర్ మండల వ్యవసాయ అధికారి మహేందర్ అన్నారు. రెవెన్యూ శాఖల



ఆధ్వర్యంలో, వ్యవసాయ అధికారులు నస్పూర్ మండలము లో శనివారం ఎరువుల దుకాణాలు తనిఖీ చేయటం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రైతులకు మాత్రమే, యూరియా గాని, ఇతర ఎరువులు గానీ, అమ్మాలని, వారి యొక్క పట్టా పాస్ పుస్తకం, ఆధార్ కార్డ్ లు పరిశీలించి ఇవ్వాలని అన్నారు. డీలర్లు ఎవరైనా కృత్రిమ కొరత సృష్టించిన, వేరే జిల్లాలకు యూరియాను మళ్లించిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. రైతులకు ఎరువులు అవసరం మేరకే తీసుకువెళ్లాలని, ముందుగా తీసుకెల్లి స్టోర్ చేసుకుంటే అందులో పోషక విలువలు తగ్గుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, పోలీస్ సిబ్బంది, ఏ ఎస్ ఐ బషీర్, ఏ ఈ ఓ తిరుపతి, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నేరాల నివారణలో ప్రజల భాగస్వామ్యం అత్యవసరం పోలీసులు

**నిర్మల్ జూలై 26, సూర్య మేజర్ న్యూస్**

జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల దిశానిర్దేశాల మేరకు ఈరోజు నిర్మల్ పట్టణంలోని మహాలక్ష్మి వాడ, డబుల్ బెడ్‌రూమ్స్ ప్రాంతంలో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో అనుమతులు లేకుండా నడుపుతున్న (70) ద్విచక్రవాహనాలు, (03) ఆటోమొబైల్ వాహనాలు స్వాధీనం చేసుకొని, సంబంధిత నిబంధనల ప్రకారం జరిమానాలు విధించడమైనది. ఈ సందర్భంగా నిర్మల్ ఏఎస్పీ రాజేష్ మీనా మాట్లాడుతూ సైబర్ నేరాలు, నిషేధిత మత్తు పదార్థాల వినియోగం, మద్యం సేవనం, మైనర్ల చేత





వాహనాల నడపడం వంటి సామాజిక మలినతలపై విపులంగా వివరణనిచ్చారు.అలాగే ఆస్తి సంబంధ నేరాల నివారణలో ప్రజల భాగస్వామ్యం ఎంతో కీలకం అని స్పష్టంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ ఏ ఎస్పీ రాజేష్ మీన తో పాటు,పట్టణ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, పోలీస్ స్టేషన్ సిబ్బంది, స్థానిక ప్రజలు భాగస్వాములయ్యారు.

## సంఘంపై చేసిన ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నాం

### జిల్లా అధ్యక్షులు పుర్క బాపురావు

**ఇంద్రవెల్లి సూర్య మెజార్ న్యూస్:**

తుడుం దెబ్బ సంఘం పైన చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని తుడుం దెబ్బ ఉమ్మడి అదిలాబాద్ జిల్లా అధ్యక్షులు పుర్క బాపురావు డిమాండ్ చేశారు. శనివారం మండలంలోని అమరవీరుల స్తూపం వద్ద మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు శుక్రవారం మాజీ ఎంపీ సోయం బాపూరావు తుడుం దెబ్బ సంఘం పైన చేసిన ఆరోపణలను



తీవ్రంగా ఖండిస్తూ వెంటనే వెనక్కి తీసుకోవాలని పేర్కొన్నారు. జీవో నెంబర్ 49 ను రద్దు చేసేంతవరకు తమ పోరాటం కొనసాగుతుందని తమ పోరాటాన్ని పక్క దోవ పట్టించే ప్రయత్నం చేస్తే ఊరుకోమని హెచ్చరించారు. తుడుం దెబ్బ ఆదివాసుల అస్తిత్వం కోసం ఆదివాసుల మనగడ కోసం, చట్టాలు, హక్కుల కోసం నిరంతరం పోరాటం చేస్తుందన్నారు. ఆదివాసి ఉద్యమాన్ని విచ్చినం చేయడానికి అణిచివేయడానికి ప్రయత్నిస్తే ఆదివాసి సమాజం చూస్తూ ఊరుకోదు అని హెచ్చరించారు. ఈ సమావేశంలో తుడుం దెబ్బ గౌరద్యక్షులు జుగ్నాక్ భారత్, ఉపా దక్షులు మెస్రం భారత్, విద్యార్థి సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కనక గణేష్, కార్యదర్శి సోయం మురారి, మాజీ ఎంపిటిసి గెడం మధుకర్, ధ్రువ జుగదిరావ్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన బోధన, రుచికరమైన ఆహారం, ఆరోగ్యం అందించాలి

### -జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**కాగజ్నగర్ జులై 26 సూర్యా మేజర్ న్యూస్**

ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన, రుచికరమైన ఆహారం అందించడంతో పాటు వారి ఆరోగ్యం పట్ల ప్రత్యేక చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. శనివారం కాగజ్ నగర్ పట్టణంలో గల పెట్రోల్ పంపు ఏరియాలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లాతో కలిసి సందర్శించి పాఠశాల పరిసరాలు, త్రాగునీటి కుళాయిలు, తరగతి గదులు, విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం నాణ్యత, వంటశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యతో



పాటు రుచికరమైన భోజనం అందించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని సూచించారు. అనంతరం పట్టణంలోని ఎల్లా గౌడ్ తోటలో గల ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి జ్వర పీడితులకు అందిస్తున్న వైద్య సేవలపై ఆసుపత్రి పర్యవేక్షకులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అవుట్ పేషంట్ సేవలు, ఆసుపత్రిలోని అన్ని వార్డులను పరిశీలించారు. పట్టణంలోని మార్కెట్ ఏరియాలో గల మన ఆగ్రోస్ ఫర్టిలైజర్ దుకాణాన్ని తనిఖీ చేసి స్ప్రే మందులను పరిశీలించి వాటి ధరల వివరాలు, స్టాకు రిజిస్టరు, రసీదు పుస్తకాలను పరిశీలించారు. ప్రస్తుతం జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్నందున వాగులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయని,వ్యవసాయదారులు, ప్రజలు వాగుల వద్దకు వెళ్లకూడదని, అత్యవసరమైతేనే బయటకు రావాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ మధుకర్, కాగజ్ నగర్ డివిజన్ వ్యవసాయ సంచాలకులు మనోహర్, వ్యవసాయ శాఖ అధికారులు, ఆసుపత్రి పర్యవేక్షకులు, వైద్యులు, విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగులు ఎల్లప్పుడూ అప్రమత్తతతో విధులు నిర్వహించాలి

### -డైరెక్టర్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ మైనింగ్ నాగేశ్వరరావు

**శ్రీరాంపూర్, జూలై 26, సూర్య మేజర్ న్యూస్:**

శ్రీరాంపూర్ ఏరియాలోని సింగరేణి గెస్ట్ హౌస్ కాన్ఫరెన్స్ హాల్ సిసిసి నందు ఏఐటియుసి శ్రీరాంపూర్ ఏరియా బ్రాంచ్ సెక్రటరీ బాజీ సైదా అధ్యక్షతన నిర్వహించిన 23వ ఏరియా స్థాయి త్రైపాక్షిక రక్షణ సమీక్షా సమావేశానికి హాజరై పలు సలహాలు, సూచనలు అందజేశారు. సమావేశంలో భాగంగా ముందుగా హాజరైన ముఖ్య అతిథులు



జ్యోతి ప్రజ్వలన చేసి రక్షణ ప్రతిజ్ఞతో సమావేశాన్ని ప్రారంభించి,. గత సంవత్సరములో మరణించిన ఉద్యోగులకు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించడం జరిగింది. గత త్రైపాక్షిక సమీక్షా సమావేశంలో చర్చించిన అంశాలపై తీసుకున్న చర్యలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తెలుసుకున్నారు. శ్రీరాంపూర్ ఏరియాలో, అదేవిధంగా సింగరేణి సంస్థ వ్యాప్తంగా గత కొద్ది సంవత్సరాలుగా జరిగిన వివిధ రకాల ప్రమాదాల గణాంకాలు, ఏరియాలో ప్రమాదాలు జరగకుండా భద్రతా పరంగా వివిధ గనులు, విభాగాలలో తీసుకుంటున్న చర్యలను గురించి తెలుసుకున్నారు. డి.ఎం.ఎస్. (మైనింగ్) ఎన్. నాగేశ్వరరావు మాట్లాడుతూ, భద్రత పట్ల నిర్లక్ష్యం చేయొద్దని, పని ప్రదేశాలను ఎప్పటికప్పుడూ తనిఖీ చేస్తూ ప్రమాదాల నియంత్రణ కోసం తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. భద్రత పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దని వర్క్ మెన్ ఇన్స్పెక్టర్ల పాత్ర కీలకమని, వారి దృష్టికి వచ్చిన విషయాలను యాజమాన్యం దృష్టికి తీసుకురావాలని సూచించారు. ప్రమాద రహిత సింగరేణి కోసం ప్రతీ ఒక్కరూ పాటుపడాలన్నారు. డైరెక్టర్ ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్ కె వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, ఉద్యోగులందరూ అనుక్షణం అప్రమత్తంగా ఉంటూ భద్రతతో కూడిన విధులు నిర్వహించాలని కోరారు. భద్రత విషయంలో యాజమాన్యం ఎల్లప్పుడూ ముందుంటుందని, భద్రతా పరంగా ఎప్పటికప్పుడు డి.జి.ఎం.ఎస్. వారు అందజేసే ఆదేశాలు, సూచనలు అమలు చేస్తున్నామని తెలిపారు. గత ప్రమాదాలను దృష్టిలో ఉంచుకుని భవిష్యత్తులో అలాంటి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవడం జరుగుతుందని, సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ ప్రమాదాలు జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నూతనంగా ఉద్యోగంలో చేరుతున్న ఉద్యోగులు అధికారులు, తప్పకుండా రక్షణ సూత్రాలను పాటించాలన్నారు. కాంట్రాక్టు ఉద్యోగుల భద్రత పట్ల నిర్లక్ష్యం చేయకుండా, ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. అనంతరం జనరల్ మేనేజర్ ఎం శ్రీనివాస్ మాట్లాడుతూ, తప్పకుండా భద్రత ప్రమాణాలు పాటిస్తామని, భద్రతాపరంగా ఎటువంటి లోటు పాట్లు





రాకుండా చూస్తామని, డి.జి.ఎం.ఎస్. అధికారులు అందించిన సూచనలకు అనుగుణంగా ప్రణాళికలు సిద్ధం చేసుకొని చర్యలు తీసుకుంటామని, గనులలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులకు వారి రోజూ వారి విధి నిర్వహణలో కావలసిన అన్ని ఏర్పాట్లు సంస్థ ఏర్పాటు చేసిందని తెలియజేశారు. అనంతరం గుర్తింపు సంఘం బ్రాంచి సెక్రటరీ బాజీ సైదా, అధికారుల సంఘం శ్రీరాంపూర్ ఏరియా అధ్యక్షులు కె వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, భద్రతా పరంగా యాజమాన్యం తీసుకునే నిర్ణయాలకు సహకారం తప్పకుండా ఉంటుందని తెలియజేశారు. అలాగే ఉద్యోగుల సంక్షేమానికి సంబంధించిన పలు అంశాలను యాజమాన్యం దృష్టికి తీసుకొచ్చారు. కార్పోరేట్ సేఫ్టీ జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్, రీజియన్ సేఫ్టీ జనరల్ మేనేజర్ బెల్లంపల్లి రీజియన్ సేఫ్టీ జనరల్ మేనేజర్ రఘు కుమార్ రెస్క్యూ విభాగం జనరల్ మేనేజర్ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, సింగరేణి సంస్థను ప్రమాద రహిత సంస్థగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో డి ఎం ఎస్ (ఎలక్ట్రికల్) రాజ్ కుమార్, డి డి ఎం ఎస్ (ఎలక్ట్రికల్ రాజీవ్ ఓం ప్రకాష్ వర్మ, డిడిఎంఎస్ (మెకానికల్) దిలీప్ కుమార్, డిడిఎంఎస్ (మైనింగ్) కె. ప్రేమ్ కుమార్, డిడిఎంఎస్ (ఎలక్ట్రికల్) కోమల్ చౌదరి, డిడిఎంఎస్ (మెకానికల్) అనికేట్ సింగ్, ఎస్ఓ టు జిఎం ఎస్. సత్య నారాయణ, ఏరియా ఇంజనీర్ బి. చంద్ర శేఖర్ రెడ్డి, డిజిఎం (పర్సనల్) ఎస్. అనిల్ కుమార్, ఏరియా రక్షణాధికారి విజయ్ కుమార్, డీజీఎం ఏరియా వర్క్ షాప్ రవీందర్, డీజీఎం సివిల్ ఆనంద్ కుమార్, డివై సిఎంఓ డాక్టర్ పి రమేష్ బాబు, గుర్తింపు సంఘం నాయకులు ఎం కొమురయ్య, కిషన్ రావు, ఏ శ్రీనివాస్, శ్రీరాంపూర్ ఏజెంట్లు, ప్రాజెక్టు ఆఫీసర్లు, వివిధ గనుల మేనేజర్లు, ప్రాజెక్టు ఇంజనీర్లు, రక్షణ అధికారులు, వర్క్ మెన్ ఇన్స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# మోగనున్న... పెళ్లి బాజాలు !

- ఇక సందడే సందడి...!!
- 26 నుండి శుభ ముహూర్తాలు
- కళ..కళలాడనున్న కల్యాణ మండపాలు
- ఒక్కటి కానున్న వేలాది జంటలు

పెళ్లంటే.. నూరేళ్ల పంట. అది పండాలి కోరుకున్న వారి ఇంట.. ఆదరణ పొందిన పాట.. శుభ ముహూర్తాలు రానున్న వేళ నిజం కానుంది. ఎన్నాళ్లో వేచిన ఉదయం..ఈ నాడే ఎదురవుతుంటే అన్నట్టు ముహూర్తాలు లేక ఆశగా ఎదురుచూసిన యువతీ యువకులు, వధూవరులు 26 తేదీ తరువాత ఆ మంచి ఉదయంలో మూడు ముళ్లతో ఒక్కటి కానున్నారు. తాళి కట్టు శుభవేళ.. మెడలో కల్యాణమాల అన్న నేపధ్యం వినిపిస్తుంటే.. బ్రాహ్మణోత్తముల మంత్రోచ్చారణలతో... బంధుమిత్రులు, కుటుంబ సభ్యుల దీవెనలతో వధూవరులు దంపతులయ్యే శుభ ముహూర్తాలకు శ్రావణమాసం ఆహ్వానం పలుకుతోంది.

**లక్షెట్టిపేట, జూలై2, సూర్య మేజర్ న్యూస్ ప్రత్యేక కథనం :**

ప్రతి ఒక్కరి జీవితంలో మరుపురాని మధుర ఘట్టం పెళ్లి పుస్తకం - శ్రీకారం చుట్టుకుంది పెళ్లి పుస్తకం - ఇక ఆకారం దాల్చుకుంది కొత్త జీవితం. అన్నట్లు పెళ్లి ముహూర్తాలతో కొత్త జంటలు ఏకం కానున్నాయి. దాదాపు రెండు



నెలలుగా మంచి రోజులు లేకపోవడంతో ఇళ్లలో పెళ్లి సందడి లేకుండా పోయింది. మాసం మారనుండటంతో తమ పిల్లలకు పెళ్లిళ్లు చేయాలన్న తల్లిదండ్రుల ఆశలు ఇక నెరవేరనున్నాయి. శ్రావణమాసం ప్రారంభం కానుండడంతో 26 నుండి శుభముహూర్తాలకు వేదికలు ముస్తాబవుతున్నాయి. దీంతో వేలాది జంటలు నూతన జీవితం ప్రారంభించనున్నారు. మే



24 నుండి ముహూర్తాలు లేకపోవడంతో పెళ్లి సందడి లేక పలు వ్యాపారాలు కూడా అంతంతగానే సాగాయని చెప్పవచ్చు. పెళ్లి బాజా మోగనుండడంతో బంగారం, బట్టల వ్యాపారం, కిరాణం, టెంట్ హౌస్, ఫోటో గ్రాఫర్, వీడియో గ్రాఫర్, భాజా భజంత్రీలు, అయ్యవార్లకు చేతినిండా పని దొరకనుంది.



పెళ్లితోపాటు- గృహప్రవేశాలు కూడా పెద్ద ఎత్తున జరగనున్నాయి. శ్రావణమాసం ప్రారంభంలోనే ఈనెల 26, 30,31 తేదీలలో మంచి ముహూర్తాలు ఉన్నట్లు పురోహితులు చెప్పారు. అదేవిధంగా ఆగస్టు మాసంలో 1,3,5,7,9,10,11, 12, 13,14,17, 18 తేదీల్లో శుభ ముహూర్తాలు ఉన్నాయి. దీంతో నెలరోజుల వ్యవధి లోనే వేలాది జంటలు ఒకటి కానున్నాయి. అదేవిధంగా గృహ ప్రవేశాలు ,నోములు, వ్రతాలు, ప్రధానంగా మంగళగౌరీ వ్రతం, వరలక్ష్మీ వ్రతాలు పెద్ద ఎత్తున జరగనున్నాయి. కాగా ఆగస్టు 24 నుండి భాద్రప్రద మాసం ప్రారంభం కానుండడంతో మళ్లీ నెల రోజులపాటు ముహూర్తాలు ఉండవు. అనంతరం అశ్వీయుజ మాసం, కార్తీక మాసంలో అక్టోబర్, నవంబర్ నెలలో మంచి ముహూర్తాలున్నాయి. పెళ్లిళ్ల ముహూర్తాలు దగ్గర పడడంతో వ్యాపారులతో పాటు- ఫంక్షన్ హాల్ లు , భాజా భజంత్రీలకు ఫోటో వీడియో గ్రాఫర్లకు డిమాండ్ పెరగనుంది.

## 26 నుండి పెళ్లి ముహూర్తాలు...

రానున్న శ్రావణమాసంలో 26 నుండి పెళ్లి ముహూర్తాలు న్నాయి. జూలై నెలలో మూడు ముహూర్తాలు,ఆగస్టులో 13 మంచి ముహూర్తాలున్నాయి. ఆశ్వీయుజం,కార్తీక మాసాల్లోనూ శుభ ముహూర్తాలు ఉన్నాయి. అక్టోబర్ 11 ముహూర్తాలు, నవంబర్ లో 13 మంచి ముహూర్తాలు ఉన్నాయి. పెళ్లితో నూతన జంటలు కొత్త జీవితం ప్రారంభించి సంతోషంతో సుఖ శాంతులతో జీవించాలి. శ్రావణమాసం ప్రారంభం కానుండడంతో ఇంటింటా పూజా కార్యక్రమాలు అత్యంత భక్తి శ్రద్ధలతో జరుగుతాయి. వరలక్ష్మి వ్రతాలు, పెళ్లిళ్లు, గృహప్రవేశాలు, సత్యనారాయణ స్వామి వ్రతాలు ఇలా అన్ని శుభకార్యాలను బ్రాహ్మణోత్తముల చేత నిర్వహించనుండడంతో ఈ నెల రోజులు బ్రాహ్మణులు బిజీగా ఉంటారని పలువురు ఆలయ అర్చకులు తెలిపారు.

---

సి.ఆర్.టి. పరీక్ష నిర్వాహణకు

# పూర్తి స్థాయి ఏర్పాట్లు

**- జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి**

**ఆసిఫాబాద్ ప్రతినిధి,జులై 26, సూర్య మేజర్ న్యూస్ :**

నేడు జరుగనున్న సి.ఆర్.టి.- ఎస్.జి.టి. పరీక్ష నిర్వహణకు పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయడం జరిగిందని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి అన్నారు.శనివారం జిల్లాలో జరుగనున్న సి.ఆర్.టి.- ఎస్.జి.టి. పరీక్ష నిర్వహణలో భాగంగా ఏర్పాటు చేసిన



పరీక్ష కేంద్రాలలో ఒకటైన అశ్రమ బాలికల పాఠశాల (మోడల్ స్పోర్ట్స్ స్కూల్ ) ను సందర్శించి పరీక్ష ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో జరగనున్న సి.ఆర్.టి.- ఎస్.జి.టి. పరీక్షను సమర్ధవంతంగా నిర్వహించేందుకు పూర్తి స్థాయి ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడి విద్యార్థులకు కావలసిన మౌలిక వసతుల వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థులకు తరగతి గదిలో పాఠ్యాంశాలను బోధించి వారి పఠన సామర్థ్యాలను పరీక్షించారు. అన్ని ప్రభుత్వ పాఠశాలలను అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా త్రాగునీరు, విద్యుత్, మూత్రశాలలు ఇతర మౌలిక సదుపాయాలు కల్పించి అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులను నియమించడం ద్వారా నాణ్యమైన విద్యాబోధన అందించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులు ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత చదువులు అభ్యసించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

---

విపత్కర పరిస్థితుల్లో తక్షణ స్పందనకు

# ఎన్డీఆర్ఎఫ్ బృందం సిద్ధంగా ఉండాలి

**- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

**కడెం,జూలై 26, సూర్య మేజర్ న్యూస్ :**

విపత్తులను సమర్థంగా ఎదుర్కొనేందుకు ఎన్డీఆర్ఎఫ్ బృందాలు అన్ని సమయాల్లో సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. శనివారం కడెం ప్రాజెక్టు వద్ద నిర్వహించిన మాక్‌డ్రిల్‌ను కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్‌తో పాటు ఉమ్మడి ఆదిలాబాద్ ప్రత్యేక అధికారి హరికిరణ్, ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్ పాల్గొన్నారు. ఎన్డీఆర్ఎఫ్ బృందం చేపట్టిన రక్షణ విన్యాసాలను పరిశీలించిన అనంతరం బోటులో ప్రాజెక్టు పరిసర ప్రాంతాలను సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భారీ వర్షాల వల్ల వరదలు వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో లోతట్టు గ్రామాల్లోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. భయపడాల్సిన అవసరం లేదని విపత్కర పరిస్థితుల్లో స్పందించేందుకు ఎన్డీఆర్ఎఫ్ బృందం సిద్ధంగా ఉందని కలెక్టర్ వివరించారు. ప్రాజెక్టు గేట్లు, నీటి మట్టం, ఇన్‌ఫ్లో తదితర అంశాలపై అధికారులను అడిగి తాజా పరిస్థితిని




తెలుసుకున్నారు. నీటిపారుదల శాఖ అధికారులు అధిక వరద ప్రవాహానికి తగిన ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, ఎన్డీఆర్ఎఫ్ కమాండెంట్ అమర్ ప్రతాప్ సింగ్, ఎక్సైజ్ అధికారి ఎం.ఎ. రజాక్, తహసీల్దార్ ప్రభాకర్, ఎంపీడీవో అరుణ, ప్రజలు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

---

# కొత్త రేషన్ కార్డుల పంపిణీ

**- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

**పెంబి, జులై 26,సూర్య మేజర్ న్యూస్:**

నూతన రేషన్ కార్డుల పంపిణీతో ప్రభుత్వ పథకాలు అన్ని




పేదలందరికీ మరింత మెరుగ్గా అందుతాయని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. శనివారం పెంబి మండలంలోని రైతువేదికలో పలువురు అర్హులకు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాల ప్రత్యేక అధికారి హరికిరణ్, ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మా బొజ్జు పటేల్ తో కలిసి నూతన రేషన్ కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, నూతన రేషన్ కార్డులతో పేదలకు ఎంతగానో లాభం కలుగుతుందని తెలిపారు. నూతన రేషన్ కార్డుల జారీ, కార్డుల్లో మార్పులు, చేర్పులు నిరంతర ప్రక్రియ అని అన్నారు.

## పేదలకు సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యం

**- ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్**

పేదలందరికి సన్న బియ్యం అందించాలన్న ఉద్దేశ్యంతో నూతన రేషన్ కార్డుల పంపిణీకి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని అని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. పేదలందరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం అని తెలిపారు.ఈ నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్,ఎంపీడీఓ రజినీకాంత్, తహసీల్దార్ దుర్వ లక్ష్మణ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సల్ల స్వప్నల్ రెడ్డి, నాయకులు తులాల శంకర్, గుగ్గిళ్ల భూమేష్, కృష్ణమాచారి, ఆయా శాఖల అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# నూతన రేషన్ కార్డులతో ప్రజలు ప్రభుత్వ పథకాలకు మరింత చేరువ

## - జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



**కడెం,జూలై 26,సూర్య మేజర్ న్యూస్:**

ప్రభుత్వం పేద ప్రజలకు నూతనంగా అందిస్తున్న రేషన్ కార్డులతో అర్హులందరికీ ఉచిత సన్న బియ్యం అందుతాయని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. శనివారం కడెం మండల కేంద్రంలోని రైతు వేదికలో ఖానాపూర్ శాసన సభ్యులు వెడ్మా బొజ్జు పటేల్, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాల ప్రత్యేక అధికారి హరికిరణ్ తో కలిసి కలెక్టర్ అర్హులైన లబ్దిదారులకు నూతన రేషన్ కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ పథకాలు అన్నింటికి రేషన్ కార్డులే ప్రామాణికం అని, గత కొద్ది రోజులుగా నూతన రేషన్ కార్డులు అందకపోవడంతో ప్రజలు అవస్థలు పడ్డారని అన్నారు. ప్రభుత్వం పంపిణీ చేసిన రేషన్ కార్డుల ద్వారా ప్రజలందరికీ ఆరు కిలోల చొప్పున రేషన్ దుకాణాల ద్వారా ఉచిత సన్న బియ్యం అందుతాయని చెప్పారు. కడెం మండలంలో 966 నూతన రేషన్ కార్డులు మంజూరయ్యాయని అన్నారు. 2 వేలకు పైగా రేషన్ కార్డులలో పేర్లు చేర్చడం జరిగిందని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్ మాట్లాడుతూ, గత కొన్నేళ్లుగా ప్రజలకు నూతన రేషన్ కార్డులు లేక ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొన్నారని చెప్పారు. ఖానాపూర్ నియోజకవర్గంలో దాదాపు 20 వేల కుటుంబాలకు లబ్దిచేకూరిందని తెలిపారు. ప్రజలకు నూతన రేషన్ కార్డులు అందించడం ద్వారా ప్రభుత్వం అందించు అన్ని పథకాల ఫలాలు పొందుతారని అన్నారు. నూతనంగా రేషన్ కార్డులు పంపిణీ చేయడంతో మరింత మంది ప్రజలు ఇందిరమ్మ ఇండ్లు, రైతు రుణమాఫీ, ఉచిత విద్యుత్, వంటగ్యాస్ సబ్సిడీ, వంటి ఎన్నో పథకాలను అదనంగా పొందుతారని అన్నారు. పేద ప్రజలందరూ పస్తులు ఉండకుండా నాణ్యమైన ఆహారాన్ని మూడు పూటలా కడుపునిండా తినాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టిందని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలోని తెలంగాణ సాంస్కృతిక సారధి కళాజాత బృందాలు ప్రభుత్వ పథకాలు, సీజనల్ వ్యాధుల నియంత్రణ, తదితర అంశాలపై అవగాహన కలిగేలా సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, జిల్లా పౌరసరఫరాల అధికారి రాజేందర్, ఏఎంసి ఛైర్మెన్ పడిగెల భూమన్న, తహసిల్దార్ ప్రభాకర్, ఎంపీడీవో అరుణ, రేషన్ కార్డుల లబ్ధిదారులు, రేషన్ డీలర్లు, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సంఘాలకు మంచి పేరు తెచ్చుకున్న ఏపీఎం సంతోష్ బదిలీ

**సిరికొండ, సూర్య మేజర్ న్యూస్**



మహిళా సంఘాలకు మంచి పేరు తెచ్చుకున్న ఏపీఎం సంతోష్ జిల్లా లో మండల పనిచేసిన ఉత్తర్వులు జారీ చేసిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా సిరికొండ మండల ఐకేపీ ఏపీఎం సంతోష్ అదిలాబాద్ డీఆర్డీఏ కార్యాలయంలో బదిలీ వెళ్లారు .సిరికొండ మండల సమాఖ్య సంఘాల ఏపీఎం గా కిరణ్ కుమార్ గా రావడం జరిగింది. ఈ సందర్భంగా ఏపీఎం సంతోష్ మాట్లాడుతూ సిరికొండ మండల మహిళా సంఘాలకు మంచి పేరు తెచ్చుకున్న మహిళలు సంఘాల 127 కొత్త మహిళా సంఘాలు చేసి సంఘాలలో 1280 సభ్యులు చేర్పించడం జరిగిందని అన్నారు. సబిసిడి కింద మండలలో అధికముగా 16 పిండి పిండి గిర్నిలు దాల్ మీల్ ఏర్పాటు చేసి పంచాపూలకు జీవనోపాధి కురిపిండమే కాకుండా దాల్ మిల్ పప్పులు జిల్లా కలెక్టర్ రాజర్షి షా అనుమతితో సిరికొండ మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో జిల్లా కలెక్టర్‌తో ప్రారంభించడం జరిగిందని అన్నారు. సుంకిడి గ్రామంలో మహిళా సంఘాలు అధ్వర్యంలో స్టీల్ బ్యాంక్ ఏర్పాటు చేశామని అన్నారు. మండలంలోని వివిధ గ్రామాలలో మహిళా సంఘాలకు చాలా అభివృద్ధి ముందు తిసుకొవడం జరిగిందని అన్నారు.

## ఆస్పత్రిలో డెంగ్యూ జ్వరంతో ఆస్పత్రిలో చికిత్స పొందుతూ పలువురు పరామర్శించిన - బిజెపి పార్టీ నాయకుడు తుకారం

**సిరికొండ ,సూర్య మేజర్ న్యూస్..**

సిరికొండ మండలలోని రాంపూర్ గూడ గ్రామానికి చెందిన పలువురు రిమ్స్ ఆసుపత్రిలో డెంగ్యూ జ్వరంతో చికిత్స పొందుతున్న రాంపూర్ గూడ గ్రామానికి చెందిన కదం సుశాంత్. రాథోడ్ సురేష్ సుశాంత్ . చౌహాన్ అనిల్.సుధాంలను శనివారం బిజెపి పార్టీ మండల నాయకుడు తుకారం పరామర్శించారు ఈ సందర్భంగా వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు తనవంతుగా మీకు సహాయ సహకారాలు అందిస్తానని వారికి తెలిపారు రాంపూర్ గూడ రాంపూర్ గ్రామపంచాయతీ ప్రజలందరూ కూడా ఏ సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకురావాలి పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు వర్షాకాలంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు భారీ వర్షాల ఉన్న కారణంగా ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు.



## వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి ఎస్సై సట్లపల్లి పూజ

**సిరికొండ, సూర్య మేజర్ న్యూస్**



ఆకాలంగా కురుస్తున్న వర్షాల పట్ల సిరికొండ మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆదివారం ఎస్సై సట్లపల్లి పూజ అన్నారు. వాతావరణ శాఖ సూచనల ప్రకారం మరో మూడు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. కావున మండలంలోని లో తట్టు ప్రాంతాలలో నివాసం ఉండే వారితోపాటు ,చెరువులు ,కుంటలకు సమీపంలో నివాసం ఉండే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు .ఈ సమయంలో ఎవరు కూడా చేపలకు వేటకు వెళ్లకూడదని, ఇనుప విద్యుత్ స్తంభాలు తాకరాదని ,గృహం విద్యుత్ వినియోగంలో జాగ్రత్తల అవసరమని సూచించారు. ఎక్కడైనా వాగులు ,కాలువలు పొంగి పొర్లిన ఏమైనా ప్రమాదాలు సంభవించిన వెంటనే పోలీస్ సిబ్బందికి సమాచారం తెలపాలని కోరారు.

### సైనికుల త్యాగాలకు ప్రతిబింబం

# “కార్గిల్ దివస్”

## - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల,సూర్య మేజర్ న్యూస్ :**

సైనికుల త్యాగాలకు ప్రతిబింబం “కార్గిల్ దివస్” అని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని బెల్లంపల్లి చౌరస్తాలో డి.సి.పి. ఎ.భాస్కర్, మంచిర్యాల ఎ.సి.పి. ప్రకాష్ లతో కలిసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి సైనికులకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కార్గిల్ దివస్ కార్యక్రమాన్ని కార్మికుల త్యాగాలకు ప్రతిబింబమని, భావితరాలకు తెలిసే విధంగా జరుపుకుంటున్నామని తెలిపారు. 1999 లో నావీ, ఎయిర్ ఫోర్స్, ఆర్మీ సమిష్టిగా పోరాడి మన దేశ సరిహద్దులను కాపాడారని, ఆ సమయంలో పోరాడి అమరులైన సైనికుల త్యాగాలను స్మరించుకోవాలని తెలిపారు. భారత దేశాన్ని సరిహద్దులలో సైనికులు 365 రోజులు 24 గంటలు ప్రతి క్షణం కంటికి రెప్పలా కాపాడుతున్నారని, దేశ ప్రజల రక్షణ కోసం అందరినీ వదిలి దేశ సేవలో ఉన్నారని తెలిపారు. నిరంతరం విధులు నిర్వహిస్తున్న సైనికులకు గౌరవంగా కార్గిల్ దివస్ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా పాల్గొనాలని తెలిపారు. మాజీ సైనికులకు ఎదురయ్యే సమస్యలను పరిష్కరించేందుకు జిల్లా అధికార యంత్రాంగం సమన్వయంతో కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, పోలీస్ అధికారులు, ఎన్.సి.సి. విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

### ప్రతి ఒక్కరూ చట్టాలపై

# అవగాహన పెంచుకోవాలి

**జన్నారం, జూలై 26, సూర్య మేజర్ న్యూస్ :**

ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన పెంచుకోవాలని అప్పుడే ప్రతి ఒక్కరూ సమాజంలో ఏ విధంగా జీవించాలో తెలుస్తుందని లక్షెట్టిపేట కోర్టు జూనియర్ సివిల్ జడ్జి సాయికిరణ్ అన్నారు. శనివారం జన్నారం మండలం ఇందన్ పల్లి గ్రామపంచాయతీలో నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సులో జడ్జి సాయికిరణ్ పాల్గొని ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ రాజీ మార్గమే రాజ మార్గమని గ్రామాల్లో చిన్నచిన్న తప్పిదాలు చేసినప్పుడు సమన్వయంతో పెద్దల సమక్షంలో రాజీ కుదుర్చుకుంటే మంచిదని అన్నారు. అదేవిధంగా క్షణికావేశంలో కొట్లాడుకొని, కేసుల్లో ఇరుక్కుని కోర్టుల చుట్టూ తిరిగి జీవితాలను పాడు చేసుకోవద్దన్నారు. సత్వర న్యాయం కోసం లీగల్ ఎయిడ్ కౌన్సిల్ లో కౌన్సిల్ ను ఆశ్రయిస్తే ఎలాంటి డబ్బులు లేకుండా కోర్టులో న్యాయవాదులు వాదిస్తారని, ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగ పరచుకోవాలన్నారు. గ్రామాల్లో ముఖ్యంగా యువకులు గంజాయి బారినపడి జీవితాలను పాడు చేసుకుంటున్నారని, వాటికి దూరంగా ఉంటూ జన్మనిచ్చిన తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా నేర్చుకోవాలన్నారు. అలాగే ప్రతి ఒక్కరూ పరిసర ప్రాంతాలలో చెట్లను పెంచుకోవాలని, వాటితో ఆక్సిజన్ వస్తుందని దీనితో కొన్ని సంవత్సరాలపాటు బ్రతకడానికి అవకాశం ఉంటుందన్నారు. అనంతరం గ్రామస్తులు జడ్జి సాయికిరణ్ ను శాలువాతో సన్మానించారు. ఈ అవగాహన సదస్సులో స్థానిక ఎస్సై గొల్లపల్లి అనూష, రేంజ్ ఆఫీసర్ శ్రీధరాచారి, లక్షెట్టిపేట కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షులు కొమిరెడ్డి సత్తన్న, ఉపాధ్యక్షులు నళినీకాంత్, లీగల్ ఎయిడ్ కౌన్సిల్ సభ్యుడు నగరు రవీందర్, సీనియర్ న్యాయవాది కిరణ్ కుమార్, పద్మ, సురేందర్, తాజుద్దీన్, సంతోష్, గ్రామ పెద్దలు మేచినేని విక్రం, కమలాకర్ రావు, చెంచు నరసయ్య, రవి గౌడ్, కొత్తపల్లి ఆంజనేయులు, కంటెం తిరుపతి, ఐటీ కాస్ ప్రతినిధి వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో కార్గిల్ విజయ్ దివస్

**బేల, 26, సూర్య మేజర్ న్యూస్**



మండల కేంద్రంలోని శివాజీ చౌక్ వద్ద శనివారం కార్గిల్ విజయ్ దివస్ ను బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అమరులైన జవాన్లకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమం లో బజరంగ్ దళ్ మండల అధ్యక్షుడు అగర్కర్ ఆకాష్,ప్రితం, రాము బర్కడే,సచిన్, తరుణ్, శివ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కు సన్మానం

**ఆదిలాబాద్,జూలై 26, సూర్య మేజర్ న్యూస్ :**

ఇటీవలే నూతనంగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా పదవీ బాధ్యతలు చేపట్టిన మల్లెపూల నర్సయ్య ను ఆదిలాబాద్ పట్టణంలోని కంది శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయం ప్రజా సేవాభవన్ లో అసెంబ్లీ ఇచార్జి కంది శ్రీనివాస రెడ్డి తో పాటు కాంగ్రెస్ శ్రేణులు ఘన స్వాగతం పలికి శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జైనథ్ మార్కెట్ కమిటీ చైర్మన్ అల్లూరి అశోక్ రెడ్డి, గిమ్మ సంతోష్, సెడ్మకే ఆనంద్ రావు, భూపెల్లి శ్రీధర్,లోక ప్రవీణ్ రెడ్డి, అల్చెట్టి నాగన్న, సుధాకర్ గౌడ్, కొండూరి రవి, షకీల్ ,రఫీక్ , శ్రీలేఖ ,దాసరి ఆశన్న తదితరులు ఉన్నారు.



# దేశవ్యాప్త ఆందోళన కార్యక్రమాలను సింగరేణిలో జయప్రదం చేయాలి-యాదగిరి సత్తయ్య

**శ్రీరాంపూర్, జూలై 26, సూర్య మేజర్ న్యూస్:** శ్రీరాంపూర్ ఏరియా, ఆర్కె-5 గనిపై సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ బిఎంఎస్ ద్వార ఉదయం 7గంటలకు సమావేశం జరిగింది. అధ్యక్షులు యాదగిరి సత్తయ్య, యతిపతి సారంగపాణి ప్రధాన కార్యదర్శి పాల్గొని మాట్లాడుతూ.. బొగ్గు పరిశ్రమ పరిరక్షణ కార్మిక హక్కుల సంరక్షణ లక్ష్యంగా చేపట్టిన దేశవ్యాప్త ఆందోళన కార్యక్రమాలు, ఉద్యమాలను సింగరేణి కార్మికులు భాగస్వామ్యం కావాలని విజ్ఞప్తి చేసినారు, గతంలో 1.3 లక్షల ఉద్యోగులతో 30 మిలియన్ టన్నుల ఉత్పత్తి జరిగిందని ప్రస్తుతం 39వేల ఉద్యోగులతో 70 మిలియన్ టన్నుల ఉత్పత్తి జరుగుతోందని కోల్ ఇండియాలో 6.5 లక్షల ఉద్యోగులు ఉండగా, ప్రస్తుతం 2 లక్షల ఉద్యోగులతో 800 మిలియన్ టన్నులు ఉత్పత్తి చేస్తున్నారు. ఉత్పత్తిలో పెరుగుదల గణనీయంగా పెరిగిందని, ఉద్యోగుల సంఖ్య భారీగా తగ్గిందని తెలిపినారు. శాశ్వత ఉద్యోగుల సంఖ్య తగ్గుతూ, తక్కువ వేతనం, భద్రత లేని పరిస్థితుల్లో కాంట్రాక్ట్ కార్మికులను వినియోగిస్తున్నారు. వారికి కనీస వేతనాలు (హెచ్ పి సి),సురక్షిత పని వాతావరణం, వైద్య సదుపాయాలు, నివాస క్వార్టర్లు లేవు. తెలంగాణ రాష్ట్రం గత 12సంవత్సరాలుగా కనీస వేతన సవర జరగలేదని సింగరేణిలో కోల్ ఇండియా మాదిరిగా హై పవర్ కమిటీ వేతనాలు ఇప్పటికీ అమలు కాలేదని వెంటనే అమలు చేయుటకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసినారు. సింగరేణిలో రాజకీయ జోక్యం విచ్చలవిడిగా పెరిగిందని, సంస్థల పరిపాలన విభాగం గాడు తప్పిందని అందుకే రాజకీయ జోక్యం తగ్గించుకోవాలని విజ్ఞప్తి చేసినారు. ట్రాన్స్కో%-%జెన్కో సంస్థల నుండి బకాయిలు గత ప్రభుత్వ హయాంలో రూ. 26,000 కోట్లు బకాయిలు ఉండగా, ప్రస్తుత ప్రభుత్వం హయాంలో ఆ మొత్తం రూ. 39,661.57 కోట్లుకి పెరిగిందని విద్యుత్ బొగ్గుబకాయిలు చెల్లించుటకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసినారు. బొగ్గు



బకాయిలు ?14,743.25 కోట్లు విద్యుత్ బకాయిలు ?24,918.32 కోట్లు చెల్లింపులకు ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపినారు, అఖిల భారతీయ ఖదాన్ మజ్దూర్ సంఘ్ వర్కింగ్ కమిటీ సమావేశంలో సుదీర్ఘంగా చర్చించి ఉద్యోగ భద్రత, బొగ్గు పరిశ్రమల భవిష్యత్తు, సాంకేతిక సామర్థ్యం పరిరక్షణ కోసం కార్మికులు ప్రజలతో కలిసి ఒక ఉద్యమ కార్యక్రమాన్ని ప్రారంభించేందుకు నిర్ణయం తీసుకుందని తెలిపినారు. జూలై 24 నుండి 31 వరకు బొగ్గు గనుల పైన ద్వారా సమావేశాలు నిర్వహించి కార్మికులను చైతన్య పరచడం. ఆగస్టు 5 నుండి 14 కొరకు కోల్ బెల్టు ప్రాంత గ్రామలలో పల్లెనిద్ర కార్యక్రమం నిర్వహించడం, ప్రజల అవగాహన కోసం బహిరంగ సభలు నిర్వహించడం. ఆగస్టు 25 నుండి సెప్టెంబర్ 5 వరకు సింగరేణి కార్మిక వాడలలో బహిరంగ సమావేశాలు, పత్రికా విలేకరుల సమావేశాలు నిర్వహించడం. సెప్టెంబర్ 15 నుండి జనరల్ మేనేజర్ కార్యాలయాల ముందు ధర్నా సింగరేణి కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేసినారు. పర్మనెంట్ కార్మికుల సంఖ్య పెంచాలని కనీసం 50% ఉత్పత్తి శాశ్వత ఉద్యోగులతో ఉత్పత్తి జరగాలని విజ్ఞప్తి చేసినారు. కాంట్రాక్ట్ కార్మికులకు హై పవర్ కమిటీ వేతనాలు, పి ఎం పి ఎఫ్ ఖాతాలు, వైద్యం, క్వార్టర్లు కల్పించాలని డిమాండ్ చేసినారు. బొగ్గు సంస్థల్లో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులు ఏర్పాటు చేయాలని, కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ సీఎం పిఎఫ్ వ్యవస్థను పూర్తిగా ఆన్లైన్ చేసి పెన్షన్ సమస్యలు పరిష్కారం చేయాలి, తెలంగాణ ప్రభుత్వం 39,661.57 కోట్ల బకాయిలు వెంటనే చెల్లించాలని, చట్టబద్ధ బొగ్గు గనుల సేఫ్టీభద్రతా చర్యలు అమలు చేయాలి, కాలుష్య నియంత్రణ చర్యలు తీసుకోవాలి, సింగరేణి,కోల్ ఇండియాలలో యూనియన్ వెరిఫికేషన్ ఒకే విధానంలో జరగాలని, ఏపీ ఈ ఎక్స్ జె సి సి, వెల్ఫేర్, సేఫ్టీ కమిటీల సమావేశాలు నియమితంగా జరగాలి, సింగరేణి కార్మికులకు కోల్ ఇండియా మాదిరిగా అలవెన్స్ లపై ఆదాయ పన్ను రియంబర్స్ మెంటు చెల్లించాలని, తదితర డిమాండ్ల పరిష్కారం కొరకు జాతీయ ఆందోళన కార్యక్రమాలలో సింగరేణి కార్మికులు భాగస్వామి కావాలని పిలుపునిచ్చినారు.

ఈ కార్యక్రమంలో నాతాడి శ్రీధర్ రెడ్డి ఏరియా ఉపాధ్యక్షులు అధ్యక్షతన జరిగిన సమావేశంలో పాల్గొన్న వారు సెంట్రల్ సెక్రెటరీ మాదాసు రవీందర్, సెంట్రల్ ట్రెజరర్ ఆకుల హరి, శ్రీరాంపూర్ ఏరియా కార్యదర్శి రాగం రాజేందర్, ట్రెజరర్ గూడ శ్రీకాంత్, జాయింట్ సెక్రెటరీ మేకల స్వామి, కట్కూరి సతీష్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ గోళ్ళ మహేందర్, ఆర్కే 5 ఫిట్ సెక్రెటరీ రామకృష్ణ, అసిస్టెంట్ ఫిట్ సెక్రెటరీ చంద్రశేఖర్, టి కిరణ్ కుమార్, కుంట రాజు, పాగిడి శ్రీకాంత్, చల్ల ప్రశాంత్, బుర్ర అరుణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగ విద్యార్థులు ఇంటి వద్ద విద్యను సద్వినియోగం చేసుకోవాలి

**నిర్మల్ జూలై 26, సూర్య మేజర్ న్యూస్**

జిల్లా విద్యాశాఖ విలీన విద్య సమన్వయకర్త ఎన్ ప్రవీణ్ కుమార్ నిర్మల్ అర్బన్ మండలంలోని రామ్ నగర్ లో గల మానసిక దివ్యాంగ విద్యార్థి మోక్షిత్ ఇంటిని సందర్శించి, అక్కడ ఐ ఈ ఆర్ పి రాకేష్




అందిస్తున్న ఇంటి వద్ద విద్య కార్యక్రమంను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థిని పలు ప్రశ్నలు అడిగి జవాబులు తెలుసుకున్నారు. విద్యార్థి ఆసక్తిగా సమాధానాలు చెప్పారు. అక్షరాలు, పదాలు, వస్తువులను గుర్తి%శీ%చడం, వాటి పేర్లు చెప్పడం, బోర్డుపై రాయడం విద్యార్థి చక్కగా చేయగలుగుతున్నాడు. తల్లిదండ్రులతో మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థి పూర్తి విద్యను కొనసాగించమని, అతనికి వారానికి రెండు సార్లు అందిస్తున్న స్పీచ్ థెరపీ ని రెగ్యులర్గా అందించమని, అతనికి అందిస్తున్న ప్రభుత్వ సహాయ కార్యక్రమాలను వివరించారు. తల్లిదండ్రులు కూడా సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో ఐఈఆర్పి రాకేష్, తల్లిదండ్రులు, విద్యార్థి మోక్షిత్ పాల్గొన్నారు.

# నస్పూర్ లో మినీ జాబ్ మేళా

**నస్పూర్, జులై 26, సూర్య మేజర్ న్యూస్:**

నస్పూర్ కలెక్టరేట్ భవనంలో, టాస్క్ శిక్షణ కేంద్రంలో ఈనెల 28వ తేదీన మినీ జాబ్ మేళా నిర్వహిస్తున్నారని మంచిర్యాల జిల్లా ఉపాధి కల్పన అధికారి రవికృష్ణ ఒక ప్రకటనలో తెలిపినారు. ఈనెల 28వ తేదీ సోమవారం రోజున ఉదయం 10:30 కి జాబ్ మేళా ప్రారంభం అవుతుందని అన్నారు. అపోలో ఫార్మసీ హైదరాబాద్ ప్రాంతంలో పనిచేసేందుకు 40 ఫార్మసిస్టులు, 20 ఫార్మ అసిస్టెంట్లు, 10 రిటైల్ ట్రైనీ అసోసియేట్స్, పోస్టులు ఖాళీ ఉన్నాయని అన్నారు. విద్యా అర్హత ఎస్ఎస్సి, ఇంటర్, ఫార్మసి, డిగ్రీ, పాసై ఉండాలని 18 నుంచి 35 సంవత్సరాల వయసు కలిగిన వారు అర్హులని అన్నారు.

# జిల్లా కేంద్రంలో బాలికల ఉన్నత పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన డిఇఓ

**నిర్మల్ జూలై 26, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల సోమవారపేటను జిల్లా విద్యాశాఖ అధికారి పి. రామారావు శనివారం ఉదయం ఆకస్మికంగా తనిఖీ చేశారు. జిల్లా విద్యాశాఖ అధికారి మొదటగా 9వ తరగతి లో కూర్చొని, ఆంగ్ల ఉపాధ్యాయుడు బోధిస్తున్న పాఠాన్ని విన్నారు . టీచింగ్ డైరీ, లెసన్ ప్లాన్ ,యూనిట్ ప్లాన్ తదితర



వాటి గురించి ఉపాధ్యాయుడిని అడిగి వాటిని క్షుణ్ణంగా పరిశీలించారు. విద్యార్థులతో వివిధ ఆంగ్ల పదాల స్పెల్లింగ్లను బోర్డుపై వ్రాయించి, వారి ప్రగతిని తెలుసుకున్నారు. ఆంగ్ల ఉపాధ్యాయుడి బోధిస్తున్న తీరును, బోధనా పద్ధతులను, వాడిన టిఎల్ఎంల వివరాలను తెలంగాణ స్కూల్ ఎడ్యుకేషన్ యాప్ లో నమోదు చేశారు. విద్యార్థుల ప్రగతిని, పాఠశాల సమగ్ర వివరాలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు జిల్లా విద్యాశాఖ అధికారికి వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ముదారపు పరమేశ్వర్, డీసీఈబీ సహాయ సెక్రటరీ భానుమూర్తి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# తెలంగాణ విద్యార్థి పరిషత్ 13వ ఆవిర్భావ పోస్టర్ల విడుదల టీజీవీపీ

**నిర్మల్ జూలై 26, సూర్య మేజర్ న్యూస్.**

తెలంగాణ విద్యార్థి పరిషత్ 13వ ఆవిర్భావ దినోత్సవ గోడ పత్రులను నిర్మల్ కేంద్రంలో గాంధీ పార్క్ ఎదుట రాష్ట్ర ఆర్గనైజ్ సెక్రెటరీ మరియు ఉమ్మడి అదిలాబాద్ జిల్లా అధ్యక్షులు కొట్టూరి ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో విడుదల చేసారు ఈ కార్యక్రమానికి




ముఖ్యఅతిథిగా ప్రైవేటు పాఠశాల ట్రస్మ అధ్యక్షులు చంద్ర గౌడ్ పదాల. మరియు శ్రీనివాస్ గౌడ్ హాజరయ్యారు ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ సాధనే లక్ష్యంగా తెలంగాణ విద్యార్థులకు అండగా నిలుస్తూ అనతికాలంలోనే ప్రశ్నించే గొంతుకగా పేరు సంపాదించింది తెలంగాణ ఏర్పడ్డ తర్వాత తెలంగాణ రాష్ట్రం విద్యార్థుల సమస్యల పరిష్కారమే ఏకైక ఎజెండాగా పనిచేస్తుందని టీజీవిపి పోరాట ఫలితాంగానే విద్యార్థుల సమస్యలు పరిష్కరించబడ్డాయని ఫీజు రియంబర్స్మెంట్ హాస్టల్ లో మౌలిక సదుపాయాలు కల్పన కోసం నిరంతర పోరాటం చేస్తున్నాం భవిష్యత్తులో కూడా విద్యారంగ సమస్యలపై సామాజిక సమస్యలపై పోరాటం చేస్తూనే ఉంటాం ప్రభుత్వం ఏదైనా సరే విద్యార్థుల పక్షాన పోరాటం చేయడమే మా విధి అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కన్వీనర్ సాయి చరణ్, కో కన్వీనర్ సురేష్, రాజ్ కుమార్, సాగర్, లక్ష్మీనరసయ్య, మహేష్ బాబు, గణేష్, సాయి శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్య భావాన్ని పెంపొందించడానికే స్కూల్ కేబినెట్ ఎన్నికలు

## -ప్రిన్సిపాల్ అశ్విని

**లక్సెట్టిపేట, జూలై 26, సూర్య మేజర్ న్యూస్ :**

విద్యార్థులలో బాధ్యత, సహకారం, ప్రజాస్వామ్య భావాన్ని పెంపొందించడానికి స్కూల్ కేబినెట్ ఎన్నికలు ఉపయోగపడుతాయని శ్రీ చైతన్య స్కూల్ ప్రిన్సిపాల్ అశ్విని అన్నారు. శనివారం పట్టణంలోని శ్రీ చైతన్య స్కూల్ లో నిర్వహించిన స్కూల్ కేబినెట్ విద్యార్థుల ఎన్నికల కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. నాయకత్వం, బాధ్యత లకు గల ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమం విద్యా క్యాలెండర్ లో ఒక ముఖ్యమైన రోజుగా గుర్తించబడుతుందన్నారు. ప్రజాస్వామ్య



విలువలను, విద్యార్థి నాయకత్వాన్ని ప్రోత్సహించే విధంగా స్కూల్ క్యాబినెట్ ఎన్నికలు విజయవంతంగా జరిగాయన్నారు. ఎన్నికైన విద్యార్థి నాయకులు త్వరలో జరగనున్న వేడుకలో బాధ్యతలు స్వీకరిస్తారని అన్నారు. కాగా విద్యార్థులు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొని స్కూల్ కెప్టెన్, వైస్-కెప్టెన్, జనరల్ సెక్రటరీ మరియు స్పోర్ట్స్ సెక్రటరీ వంటి వివిధ పదవులకు నాయకులను ఎన్నుకున్నారు. స్కూల్ ఎలక్షన్ కమిటీ మార్గదర్శకత్వంలో ఉపాధ్యాయులు, సీనియర్ సిబ్బంది పర్యవేక్షణలో ఎన్నికల ప్రక్రియ నిష్పాక్షికంగా, పారదర్శకంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జోనల్ ఏజీఎం అరవింద రెడ్డి, కోఆర్డినేటర్ నాగరాజు, అకాడమిక్ డీన్ సుధీర్, ప్రైమరీ ఇంచార్జి శైలజ, పి పి టి ఇంచార్జి అనూష, పి ఈ టి రమేష్, ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

